



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ప్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ప్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 165 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 08 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


# ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'..

## ఏపీ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ వ్యాప్తంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. పలు జిల్లాల్లో వందకు పైగా బృందాలతో సోదాలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. నివాస ధ్రువీకరణ పత్రాలనూ తనిఖీ చేస్తున్నారు. అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాలపై దృష్టి సారించారు. ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా మిగతా .. 2లో..

# విజయవాడలో పోలీసులపైకి కాల్పుల యత్నం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీసులు కార్డన్ సెర్చ్ చేస్తుండగా దుండగుడు పోలీసులపైకి కాల్పులకు యత్నించాడు. ఈ ఘటన విజయవాడ నగరంలో చోటు చేసుకుంది. బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో మిగతా .. 2లో..

# అక్రమ మద్యం.. మౌనమే జగన్ సమాధానమా?

## మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం వేల కుటుంబాలను నాశనం చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అక్రమ మద్యం ద్వారా జగన్ అనుచరుల జేబుల్లో రూ.వేల కోట్లు చేరాయని ఆరోపణలు వచ్చాయన్నారు. రూ.కోట్ల నగదు లావాదేవీలకు సంబంధించి మిగతా .. 2లో..

ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతంలోనే

# పెద్దపులి సంచారం



**పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతంలోనే పెద్ద పులి సంచరిస్తోంది. పోలవరం, కాకినాడ జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పులి జాడలను గుర్తించారు. అడ్డతీగల మండలం గొట్టువానిపాలెం, ఏలేశ్వరం మండలం మద్రివీడు పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అడ్డతీగల, ఏలేశ్వరం, రాజవొమ్మంగి మిగతా .. 2లో..

## భవిష్యత్తులో అనేక దేశాలకు

# మన విద్యుత్



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. "ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ మిగతా .. 2లో..

మహిళా సాధికారత దిశగా

## మరో కీలక అడుగు వేస్తోన్న ఆంధ్రప్రదేశ్

ఆదివారం జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించనుంది. ఆదివారం అంతర్జాతీయ మహిళా మిగతా .. 2లో..

ఇంద్రకీలాద్రిపై

# మహా కుంభాభిషేకంలో పాల్గొన్న అనిత


ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అనిత
భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్న మంత్రి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ పుణ్య కార్యంలో ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణం కాంక్షిస్తూ నిర్వహించిన ఈ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు వేద పండితులు మంత్రి అనితకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజా మిగతా .. 2లో..

భారీగా పెరిగిన

# వంట గ్యాస్ ధరలు



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో హైదరాబాద్‌లో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.965కి చేరింది. ఉజ్వల్ పథకం ద్వారా అందించే సిలిండర్ ధరల్లో మిగతా .. 2లో..

# 16న పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణ

58 అడుగుల ఎత్తులో అమరజీవి కాంస్య విగ్రహం
సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ
అమరజీవి స్మృతి వనం పరిశీలించిన మంత్రి సవిత



**తుళ్లూరు/అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగ ఫలితం భావితరాలకు తెలియజేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న ఆయన విగ్రహ మిగతా .. 2లో..

లొంగిపోయిన

# 126 మంది మావోయిస్టులు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో 126 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో లొంగిపోయారు. మొత్తం 4 బస్సుల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకున్న మావోయిస్టులు తమ ఆయుధాలను అప్పగించారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం ప్రభుత్వం ఎదుట సరెండర్ అయినట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి గన్‌మెన్లు ఉన్నారు. వారితోపాటు మిగతా .. 2లో..

# ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సాయం



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో యుద్ధ సమీకరణాలు మారిపోతున్నాయి. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక మద్దతు ఇస్తోందని తాజాగా ఓ నివేదిక పేర్కొంది. అమెరికా యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్‌కు రష్యా 'రియల్ టైమ్ ఇంటెలిజెన్స్' సహకారం అందిస్తోందని తెలిపింది. యుద్ధం తీవ్రమవుతున్న వేళ, అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఇది దోహదపడుతోంది. ఓ ప్రముఖ అమెరికన్ పత్రిక కథనం ప్రకారం.. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికా యుద్ధనౌకలు, విమానాలు, ఇతర సైనిక స్థావరాల సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేసిందని ముగ్గురు అధికారులు వెల్లడించారు. యుద్ధం ప్రారంభంలోనే ఇరాన్.. అమెరికా దళాలను మిగతా .. 2లో..

ఆ సినిమా

# ఎవరూ చూడట్లేదు

## రాహుల్ గాంధీ




**విశ్వం వాయిస్ న్యూస్ :** రాజకీయ లబ్ధి కోసం కొందరు వ్యక్తులు సినిమాలను ఉపయోగించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పలు వివాదాల నడుమ ఇటీవల విడుదలైన 'ది కేరళ స్టోరీ 2' సినిమాపై స్పందిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రాన్ని ఎవరూ చూడట్లేదన్నారు. నిజమైన కేరళ సంస్కృతి సంప్రదాయాలు మిగతా .. 2లో..

మహిళల రక్షణ కోసం

# అనేక చట్టాలు తీసుకొస్తున్నాం

## తెలంగాణా రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. "మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం మిగతా .. 2లో..

ట్రంప్, బైడెన్ హత్యకు కుట్ర కేసు..

# దోషిగా తేలిన పాక్ వ్యాపారి



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్‌ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న

# మన్రేగా చట్ట పరిరక్షణ యాత్రలో వైఎస్ షర్మిల

ఏలూరు జిల్లాలో కొనసాగుతున్న యాత్ర - భీమడోలులో రచ్చబండ కార్యక్రమం నిర్వహణ - ఉపాధి పనుల తగ్గింపుపై ప్రజల ఆవేదన



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర ఏలూరు జిల్లాలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గంలోని భీమడోలు మండల కేంద్రంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో మిగతా .. 2లో..

తిరుపతిలో మైనర్ బాలికపై

# లైంగిక దాడి

11 ఏళ్ల బాలికపై దారుణ ఘటన
నిందితుడిపై పోక్సో కేసు నమోదు
పరారీలో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ కోసం గాలింపు



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుపతి నగరంలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఇంటిలో ఒంటరిగా ఉన్న 11 ఏళ్ల బాలికపై ట్రాక్టర్ డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై తిరుచానూరు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'..

ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రధాన లక్ష్యమని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 100 చోట్ల ఆపరేషన్ వజ్రప్రహార్ కార్డెన్ సెర్చ్ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సరఫరా జరిగే 849 హాట్ స్పాట్స్ గుర్తించాం. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు కొనసాగుతాయి" అని ఐజీ చెప్పారు.

## విజయవాడలో పోలీసులపైకి కాల్పుల యత్నం

దుండగుడు.. పోలీసులు, ఈగల్ టీమ్ అధికారులపైకి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. అనంతరం పారిపోతున్న నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందుతుడిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన మురళిగా గుర్తించారు. ట్రిగ్గర్ ప్రెస్ చేయకపోవడంతో బుల్లెట్ ఛాంబర్‌లోకి రాలేదని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా పోలీసులు, ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## అక్రమ మద్యం.. మౌనమే జగన్ సమాధానమా?

ఈడీ ఆధారాలను బయటపెట్టినట్లు గుర్తు చేశారు. ఈ ఆరోపణలపై ఏపీ ప్రజలకు జగన్ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. 'సమాధానం చెప్పలేక.. మౌనమే జగన్ సమాధానమా' అని అన్నారు. ఇదేనా జగన్ 2019లో నిషేధం అమలు చేస్తానన్న హామీ వెనుక అసలు కథ అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## పెద్దపులి సంచారం

మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రేడియో కాలర్ ద్వారా పులి జాడను గుర్తించారు. భౌగోళికంగా ప్రతికూల ప్రాంతం కావడంతో పులిని బంధించేందుకు అధికారులు ఇబ్బంది పడుతున్నారు. బోనులు సిద్ధం చేసినా దరిదాపుల్లోకి పులి రావడం లేదు.

## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు

మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలోనే ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

ప్రధాన నగరాల్లో కొత్త ధరలు ఇలా..

(గృహ వినియోగ సిలిండర్..14.2కేజీ)

ఢిల్లీ - రూ.913, ముంబయి - రూ 912.50, కోల్‌కతా - రూ. 939, చెన్నై - రూ.928.50, వాణిజ్య సిలిండర్ ధరలు ఇవి (19కేజీ).., ఢిల్లీ - రూ.1883, ముంబయి - రూ.1835, కోల్‌కతా - రూ.1990, చెన్నై - రూ.2043.

పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఇంధన లభ్యతపై ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఇటీవల కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి హర్దీప్‌సింగ్ పురి స్పందించారు. "పౌరులకు అందుబాటు ధరలో ఇంధన లభ్యత ఉండేలా చూడటం మా తొలి ప్రాధాన్యత. దేశంలో ఎలాంటి కొరతా లేదు. దీనిపై ఆందోళన చెందాల్సిన పనిలేదు" అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దేశంలో పెట్రోల్, డీజిల్ కొరతపై నెట్టింట్లో చక్కర్లు కొడుతున్న సమాచారాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కూడా తోసిపుచ్చింది. ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌పీజీ విషయంలో భారత్ సౌకర్యవంతమైన స్థితిలోనే ఉందని శుక్రవారం ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి. హర్మూజ్ అంతరాయాల వేళ వేర్వేరు సోర్సుల నుంచి దేశానికి భారీ స్థాయిలో ఇంధనం లభ్యమవుతోందని పేర్కొన్నాయి.

## ఆ సినిమా ఎవరూ చూడట్లేదు

ఏంటో దేశ ప్రజలందరికీ తెలుసని అన్నారు. సమాజంలో విద్వేషాలు పెంచడానికి, కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి కొందరు వ్యక్తులు సినిమాలను, మీడియాను ఆయుధంలా వాడుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఇలాంటి విషయాలను బహిరంగంగా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తారని.. మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వరని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. తాను కూడా ప్రస్తుతం అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నానని తెలిపారు. అయితే, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను భాజపా ఎంపీ మనోజ్ తివారి భార్య సురభి తివారీ తప్పుబట్టారు. ఇంట్లో కూర్చొని ఇటువంటి మాటలు మాట్లాడడం సరైన చర్య కాదని అన్నారు. థియేటర్‌కు వెళ్లి సినిమా చూశాక, దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, కేసులు చదివిన తర్వాత అది నిజమో కాదో ప్రజలే తెలుసుకుంటారని తెలిపారు. 2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ2' సినిమా రూపొందింది. ఈ చిత్రానికి కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించారు.

## మహా కుంభాభిషేకంలో పాల్గొన్న అనిత

కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. దేవాలయానికి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులతో మంత్రి అనిత స్వయంగా మాట్లాడారు. వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి అనిత ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది.

## 16న పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణ

పనులను శనివారం మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మృతి వనంలో ఆయన కాంస్య విగ్రహాన్ని అమరజీవి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తోందన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఎత్తైన ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే స్మృతి వనం లక్ష్యమన్నారు. ఈ నెల 16న అమరజీవి 125వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహావిష్కరణను చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు తరలిరానున్నారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. వాసవీ మాత పేరుతో ఆమె జన్మించిన పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మార్చామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఆమె, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పొట్టి శ్రీరాముల విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 126 మంది మావోయిస్టులు

మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏకు చెందిన బెటాలియన్ లొంగిపోయింది. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను మరికాసేపట్లో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించనున్నారు.

## ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సాయం

కనిపెట్టే శక్తిని చాలావరకు కోల్పోయింది. అయినా అగ్రరాజ్య సైనిక లక్ష్యాలపై దాడులు చేయగలుగుతోంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్ వేల సంఖ్యలో వన్-వే ఎటాక్ డ్రోన్లను, వందల క్షిపణులను అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలు, ఇతర లక్ష్యాలపై ప్రయోగించింది. అమెరికా కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలనూ దెబ్బతీస్తోంది.

**లక్షిత దాడులు**

రష్యాకు చెందిన అధునాతన ఉపగ్రహ సేవలు ఇరాన్‌కు లభిస్తున్నాయని, అందుకే దాని లక్షిత దాడుల సామర్థ్యం పెరిగిందని నిపుణులు భావిస్తున్నారు. ఇరాన్ వద్ద పరిమిత సంఖ్యలోనే సైనిక ఉపగ్రహాలు ఉన్నాయి. అందువల్ల రష్యా అందించే శాటిలైట్ చిత్రాలు వారికి ఉపయోగపడుతున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యా, తన నిఘా, టార్గెటింగ్ సామర్థ్యాలను బాగా మెరుగుపరుచుకుంది. దాని ఫలితంగా ఇప్పుడు ఇరాన్ తన ప్రత్యర్థి గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని దాడులు చేయగలుగుతోంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందిస్తోందనే కథనాలపై స్పందించడానికి అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ, రక్షణ శాఖ నిరాకరించాయి.

**ఉక్రెయినే తొలి ప్రాధాన్యం**

ఉక్రెయిన్ యుద్ధంలో ఇరాన్, చైనా, ఉత్తర కొరియాలు రష్యాకు వివిధ రూపాల్లో సైనిక సహకారాన్ని అందించాయి. మరోవైపు అమెరికా నేరుగా ఉక్రెయిన్‌కు ఆయుధాలతోపాటు, ఇంటెలిజెన్స్ సహకారం అందించింది. ఉక్రెయిన్ నగరాలపై దాడికి రష్యా ఉపయోగిస్తున్న డ్రోన్‌లను ఇరాన్ సరఫరా చేసింది. అందుకే రష్యా ఇప్పుడు ఇరాన్‌కు ఇంటెలిజెన్స్ సహకారం అందిస్తోంది. అయినప్పటికీ పశ్చిమాసియాలో జరుగుతున్న ఈ భీకర యుద్ధంలో రష్యా నేరుగా ప్రవేశించే అవకాశం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ దేశానికి ఉక్రెయినే మొదటి ప్రాధాన్యమని చెబుతున్నారు.

## అనేక చట్టాలు తీసుకొస్తున్నాం

గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాలి " అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి ధరమ్‌తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోషిగా తేలిన పాక్ వ్యాపారి

అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్, 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. కాగా.. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు. అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్‌కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

## మన్రేగా చట్ట పరిరక్షణ యాత్రలో వైఎస్ షర్మిల

హాజరై మన్రేగా పథకం అమలుపై తమ సమస్యలను వెల్లడించారు. రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడిన స్థానికులు మండలంలో మూడు వారాలకు పైగా ఉపాధి పనులు కల్పించలేదని తెలిపారు. గతంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరువు పనులు పండుగలా జరిగేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో గ్రామీణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ మన్రేగా పథకం గ్రామీణ కార్మికులకు ముఖ్యమైన జీవనాధారంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను కార్మికులకు వివరించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడానికి ఈ పథకం కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాల వల్ల శ్రామికులకు నష్టం కలిగే అవకాశాలపై కూడా కార్మికులకు వివరించినట్లు చెప్పారు. మన్రేగా పథకాన్ని బలోపేతం చేసి గ్రామీణ కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## లైంగిక దాడి

పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒక మహిళ తన మొదటి భర్తతో పుట్టిన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తోంది. అనంతరం ఆమె ఓ ట్రాక్టర్ డ్రైవర్‌ను రెండో వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న బాలికపై ఆ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే బాలిక తల్లి తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. బాలికను వైద్య పరీక్షల కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన అనంతరం నిందితుడు పరారైనట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావడానికి దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## భవిష్యత్‌లో అనేక దేశాలకు మన విద్యుత్

ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయి" అని చంద్రబాబు అన్నారు.

## మరో కీలక అడుగు వేస్తోన్న ఆంధ్రప్రదేశ్

దినోత్సవ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాజధానిలోని అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హజరుకానున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. 20 నెలల కూటమి పాలనలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, సాధికారతను వివరించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. మహిళలు, చిన్నారుల భద్రత మొదలుకుని వారి ఆర్థిక స్వావలంభన వరకు చాలా కార్యక్రమాలను అమలు చేసింది. రాష్ట్రంలో కీలకమైన పథకాల్లో మహిళలను భాగస్వాములను చేసింది...మహిళలకే ప్రాధాన్యత ఇచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలు మహిళ కోసం రూపొందించినవే. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే... ఆ పథకాల అమల్లో స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్ అయింది. ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత ప్రయాణాల మైలు రాయిని ఈ పథకం చేరుకుంది.

**సంక్షేమంలోనే కాదు... అభివృద్ధిలోనూ మహిళలకు భాగస్వామ్యం**

మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు... రాష్ట్రాభివృద్ధిలోనూ కూటమి ప్రభుత్వం మహిళలను కీలక భాగస్వాములుగా చేసింది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అతి కీలక నిర్ణయాల్లో వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం ప్రధానంగా ఉంది. ఈ విధానంలోనూ మహిళలకు పెద్ద పీట వేసింది కూటమి ప్రభుత్వం. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని గత మహిళా దినోత్సవం నాడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏడాది గడిచే సరికి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల లక్ష్యాన్ని చేరుకుంది. ఇప్పుడు తాజాగా మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోనుంది. ఇవే అంశాలను సీఎం చంద్రబాబు సభలో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో సాధికారత తెచ్చిన ముఖ్యమంత్రి... ఇప్పుడు డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్రాండింగ్ కల్పించేలా గత కొంత కాలంగా కసరత్తు చేస్తున్నారు. దీంట్లో భాగంగా డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్వయం పేరుతో బ్రాండింగ్ చేయాలని నిర్ణయించారు. అలాగే స్వయం లోగోను తీర్చిదిద్దారు. స్వయం బ్రాండ్ పేరు, లోగోలను ముఖ్యమంత్రి మహిళా దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించనున్నారు.

**కార్యక్రమం జరిగేదిలా...**

ఆదివారం ఉదయం 11:30 గంటలకు అమరావతి పరేడ్ గ్రౌండ్స్ చేరుకుని.. ముఖ్యమంత్రి సుమారు నాలుగు గంటల పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జ్యోతి ప్రజ్వలన, మా తెలుగుతల్లి గీతాలాపనతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రత్యేక వీడియోలతో పాటు, లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తల సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాలపై రూపొందించిన ప్రజెంటేషన్లను సీఎం చంద్రబాబు వీక్షిస్తారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. కీలకోపన్యాసం అనంతరం వివిధ శాఖలకు చెందిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శిస్తారు. చిరుధాన్యాల బండ్లు, ఎగ్ కార్ట్స్, ఫామ్ బజార్ వ్యాన్లు వంటి వాటిని లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో 36 ఎంవోయూలపై ఉన్నతాధికారులు సంతకాలు చేయనున్నారు. ఈ క్రమంలో 5 కొత్త పథకాలను ప్రారంభించి, 7 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన ఫలకలను సీఎం చంద్రబాబు ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత 50 మంది మహిళా పారిశ్రామికవేత్తలు, ఆర్‌టిసి మహిళా డ్రైవర్లు సహా వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళా ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి అనిత, మహిళా సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త శకం..

### గైడ్ల వ్యవస్థ బలోపేతం ద్వారా యువతకు ఉపాధి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం

### మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047, పర్యాటక విధానం 2024-29 లక్ష్యాలకు అనుగుణంగా, స్టార్టప్‌లు, ఫ్రీలాన్సర్లు మరియు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే "మన వారసత్వ సంపదను ప్రపంచానికి వివరించే కథకులుగా యువతను తీర్చిదిద్ది, వారిని అంతర్జాతీయ వేదికలతో అనుసంధానించినప్పుడు స్వయం సమృద్ధి గల పర్యాటక ఆర్థిక వ్యవస్థకు పునాది పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో పేర్కొన్న అంశాన్ని ప్రస్తావిస్తూ గైడ్లు మరియు టూర్ ఆపరేటర్లే పర్యాటక రంగానికి అసలైన పిల్లర్లు. ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడానికి మా ప్రభుత్వం వారికి అన్ని విధాలా మద్దతునిస్తుందని ఈ సందర్భంగా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఒకప్పుడు పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి ఉన్నా, దానిని ఉపాధిగా ఎలా మలచుకోవాలో తెలియని స్థితి నుంచి, నేడు ఒక మైక్రో-ఎంట్రప్రెన్యూర్ గా ఎదిగిన కొందరి ప్రస్థానాన్ని పర్యాటక శాఖ ప్రత్యేకంగా వివరించించింది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ల సమన్వయంతో విజయవాడ-అమరావతి సర్క్యూట్ కోసం గత కొన్ని రోజులుగా పర్యాటక గైడ్‌లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికేషన్ అందజేసింది. ఈ శిక్షణ ద్వారా ఎంతోమంది యువకులు స్వయం ఉపాధి పొందుతూ మైక్రో-ఎంట్రప్రెన్యూర్లుగా ఎదుగుతున్నారు. అందులో భాగంగా విజయవాడ-అమరావతి సర్క్యూట్ కోసం ప్రభుత్వం అందించిన గైడ్ శిక్షణలో పాల్గొన్న అభిరామ్, పర్యాటక ప్రాంతాల చారిత్రక నేపథ్యం, పర్యాటకులతో వ్యవహరించాల్సిన తీరు మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యం సాధించారు.అతను కొండపల్లి కోట, గాంధీ హిల్, ఉండవల్లి గుహలు, అమరావతి స్తూపం వంటి ప్రాంతాలలో అంతర్జాతీయ పర్యాటకులకు సేవలందిస్తున్నారు. కేవలం తను ఉపాధి పొందడమే కాకుండా తనతో పాటు మరికొంత మంది స్థానిక యువతకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ ఒక చిన్న స్థాయి పర్యాటక వ్యవస్థను నిర్వహిస్తున్నారు. అభిరామ్ వంటి యువకుల కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం కేవలం సందర్శన ప్రాంతంగానే కాకుండా, ఒక 'అనుభూతినిచ్చే వేదిక'గా మారుతోంది.మన వారసత్వ సంపదను ప్రపంచానికి వివరించే కథకులుగా యువత ఎదగాలి అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు, మంత్రి కందుల దుర్గేష్ గారి పర్యవేక్షణకు అభిరామ్ ఒక నిలువెత్తు సాక్ష్యం. వారసత్వ, చేనేత పర్యాటకంలో ఈ వ్యవస్థ విస్తరిస్తోంది. ముఖ్యంగా హెరిటేజ్ టూరిజం నిపుణుడు నవల్‌దీప్ నేతృత్వంలో శ్రీకాళహస్తి, మచిలీపట్నం, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, బొబ్బిలి, పొందూరు, గోదావరి-కోనసీమ వంటి ప్రాంతాలను కలుపుతూ టెక్స్‌టైల్ సర్క్యూట్‌లను నిర్వహిస్తున్నారు.బ్రిటన్ మరియు ఇటలీ వంటి దేశాల నుండి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తూ ఈ రంగంలో ఆయన విశేష కృషి చేస్తున్నారు. దీనివల్ల లోన్లీ ప్లానెట్, వోగ్, ది న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ వంటి అంతర్జాతీయ పత్రికల్లో ప్రత్యేక కథనాల రూపంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకానికి గుర్తింపు లభిస్తోంది. దేశంలోనే మొదటిసారిగా ఏపీటీఏ మరియు ర్యాపిడో సంస్థలు కలిసి 'డ్రైవర్-కమ్-గైడ్' శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. విజయవాడలో 280 మంది ట్యాక్సీ మరియు ఆటో డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. వీరు కేవలం ప్రయాణమే కాకుండా, పర్యాటక ప్రాంతాల విశిష్టతను కథల రూపంలో వివరిస్తూ పర్యాటకులకు గొప్ప అనుభూతిని అందిస్తున్నారు. 'జిజ్ఞాస ఆర్ట్‌వర్స్' భాగస్వామ్యంతో అమరావతి సర్క్యూట్‌లో 20కి పైగా పర్యాటక అనుభవాలను రూపొందించారు. వీటిని బుక్ మై షో, గెట్ యువర్ గైడ్ వంటి గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం,పర్యాటక ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, ఇతర అధికారులు, సంస్థల చొరవతో సరైన శిక్షణ అందితే పర్యాటక రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చు అని అభిరామ్ నిరూపించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా అడుగులు వేస్తున్న వేళ, ఇలాంటి యువ పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా మారుతున్నారు.

# ఎడిటర్ వాయిస్

## మోడీ మంత్రి వర్గంలోకి జనసేన..

## ఎవరికి ఛాన్స్?

కేంద్రంలో నరేంద్ర మోడీ మంత్రివర్గం విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. అన్నీ కుదిరితే తొందరలోనే మంత్రి వర్గాన్ని విస్తరించాలని ప్రధాని చూస్తున్నారు అని వార్తలు వస్తున్నారు. ఇప్పటికే బీహార్ సీఎం గా ఉన్న నితీష్ కుమార్ రాజ్యసభకు వెళ్తున్నారు. ఆయన వెయిటింగ్ సెంట్రల్ మినిస్టర్ గా ప్రచారంలో ఉంది. ఇక ఏపీ నుంచి కూడా కేంద్ర మంత్రివర్గంలో మరో బెర్త్ కన్ ఫర్మ్ అవుతుందని అంటున్నారు. ఆ చాన్స్ కచ్చితంగా జనసేనకే అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.

**ముగ్గురు కేంద్ర మంత్రులు :** ఇదిలా ఉంటే ప్రస్తుతం ఏపీ నుంచి ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నారు. అందులో రెండు టీడీపీకి ఉన్నాయి. టీడీపీకి ఒక కేబినెట్ ఒక సహాయ మంత్రి పదవి దక్కింది. మరో సహాయ మంత్రి పదవి బీజేపీకి ఇచ్చారు. ఇక కూటమిలో కీలక మిత్రుడుగా ఉన్న జనసేనకు ఒక కేంద్ర మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది అని అంటున్నారు. 2024 జూన్ 9న ఏర్పాటు అయిన మోడీ మంత్రివర్గంలో దాదాపుగా మిత్రులు అందరికీ కేంద్ర బెర్తులు దక్కాయి. ఒక ఎంపీ ఉన్న వారికి కూడా మంత్రి పదవి ఇచ్చారు. అలాంటిది జనసేనకు మొదటి విడతలోనే ఇవ్వాలి. కానీ జనసేన అప్పుడు కోరుకోలేదని చెబుతారు. అయితే ఈసారి మాత్రం జనసేనకు కేంద్ర మంత్రి పదవి పక్కా అని వార్తలు వస్తున్నాయి.

**ఎవరా లక్కీ మినిస్టర్ :** ఇక జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. మచిలీ పట్నం నుంచి వల్లభనేని బాలశౌరి ఒకరు, ఆయన మూడు సార్లు ఎంపీగా గెలిచిన సీనియర్ మోస్ట్ లీడర్. ఆయన బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు, పైగా అనుభవం ఉంది. దాంతో ఆయనకు చాన్స్ ఇస్తారా అన్న చర్చ అయితే బాగా వస్తోంది. ఇక జనసేనకు చెందిన మరో ఎంపీ కాకినాడ నుంచి గెలిచిన ఉదయ్ శ్రీనివాస్. ఆయన తొలిసారి గెలిచారు. అయితే ఇవ్వాలని అనుకుంటే ఆయనకు కూడా చాన్స్ ఉండొచ్చు అని అంటున్నారు. ఈ ఇద్దరూ కాకుండా జనసేనకు జూన్ లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఒక సీటు కచ్చితంగా దక్కబోతోంది. దాంతో రాజ్యసభ ద్వారా జనసేన ఎంపీగా ఎవరు వస్తారు అన్నది అయితే తెలియదు. కానీ ప్రచారంలో ఉన్న పేరు అయితే లింగమనేని రమేష్ అని అంటున్నారు. ఒకవేళ ఆయన అయితే ఆయనకు కూడా కేంద్ర మంత్రి పదవికి అవకాశం ఉండొచ్చు అని అంటున్నారు.

**టీడీపీ కూడా రేసులో :** ఇక ఏపీలో రెండు కేంద్ర మంత్రి పదవులు ఉన్న టీడీపీకి మరో కేంద్ర మంత్రి పదవి ఇస్తారు అని ప్రచారం సాగుతోంది. ఈసారి కనుక చాన్స్ ఇస్తే దానిని సామాజిక ప్రాంతీయ కోణంలో నుంచి ఆలోచించి రాయలసీమకు ఇస్తారు అని అంటున్నారు. అలాగే మహిళా ఎంపీకి ఈ పదవి దక్కే చాన్స్ ఉందని అంటున్నారు. మరి ఏపీ నుంచి మిత్రులకు 18 మంది ఎంపీలు ఉన్నారు. ఇప్పటికి మూడు మంత్రి పదవులు ఇచ్చారు జనసేనకు ఇస్తే నాలుగు కేంద్ర మంత్రి పదవులు అవుతాయి. అలా కాకుండా అయిదవ కేంద్ర మంత్రి పదవి ఇస్తారా అన్నది అయితే ఒక చర్చ. చూడాలి మరి కేంద్రంలోని బీజేపీ పెద్దలు ఏ రకంగా నిర్ణయం తీసుకుంటారో.

**కాబోయే మంత్రిగా :** ఇక ఏపీ రాజకీయాలు తీసుకుంటే రెండేళ్ళ తరువాత కచ్చితంగా కూటమి ప్రభుత్వం కూడా మంత్రి వర్గాన్ని విస్తరిస్తుంది అని అంటున్నారు. దాంతో బీజేపీకి ఈసారి తప్పనిసరిగా రెండవ బెర్త్ దక్కుతుంది అని అంటున్నారు. ఈ లెక్క తీసుకుంటే బీజేపీ సీనియర్ నేత మాజీ ఏపీ ప్రెసిడెంట్ అయిన సోము వీర్రాజు పేరు బలంగా వినిపిస్తోంది. సోము వీర్రాజు ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారు, కేంద్ర పెద్దలతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. ఆయన 2015 నుంచి 2021 దేలకా తొలిసారి ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇపుడు మళ్ళీ ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. ఇంతటి సీనియారిటీ ఉన్నా అధికార వైభోగాలు అయితే ఏనాడూ ఆయనకు దక్కలేదు,

**ఫైర్ బ్రాండ్ లీడర్ గా :** దాంతో సామాజిక ప్రాంతీయ సమీకరణలు అన్నీ కుదురుతున్న వేళ బీజేపీ ఆర్ఎస్ఎస్ పెద్దల ఆసీస్సులు ఉన్న క్రమంలో సోము వీర్రాజుకు మంత్రి పదవి దక్కడం ఖాయమని అంటున్నారు. బీజేపీలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా ఉన్న సోముకు కనుక పదవి ఇస్తే కూటమిని మరింత గట్టిగా వెనకేసుకుని వచ్చే మంచి మిత్రుడు దొరుకుతారు అని కూడా అంటున్నారు. మొత్తం మీద చూస్తే రానున్న కాలంలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో అటు జనసేనకు కేంద్రంలో చాన్స్ వస్తే ఇటు ఏపీలో సోము వీర్రాజు మంత్రి అవుతారు అని గట్టిగా వినిపిస్తున్న మాటగా ఉంది.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## చావనీయడం లేదని చంపబోయాడు..

### అనారోగ్యంతో జీవించలేని భర్త కఠిన నిర్ణయం

### భార్యపై పెట్రోలు పోసి, తాను బలవన్మరణం - తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న బాధితురాలు



**తిరుమలాయపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కిడ్నీ సంబంధ సమస్యతో తీవ్ర అవస్థలు పడుతున్న ఓ వ్యక్తి పలుసార్లు ఆత్మహత్యకు యత్నించినా భార్య కాపాడుతూనే ఉన్నారు. తన ఇల్లాలు ఉన్నంతవరకూ తనను చావనీయదని భావించిన అతడు కఠిన నిర్ణయం తీసుకున్నారు. భార్యపై పెట్రోలు పోసి నిప్పంటించి, తాను పురుగు మందు తాగారు. చికిత్స పొందుతూ భర్త కన్నుమూయగా.. భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో చోటుచేసుకున్న విషాద ఘటన వివరాలిలా ఉన్నాయి. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన తోటమళ్ల నాగభూషణం(65), జయమ్మ(60) దంపతులకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం. పిల్లలందరికీ వివాహాలయ్యాయి. కుమారుడు అదే గ్రామంలోని మరో వీధిలో ఉంటున్నారు. నాగభూషణం తాపీపని, జయమ్మ కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. గత రెండేళ్లుగా నాగభూషణం మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కిడ్నీలో వచ్చే తీవ్రమైన నొప్పిని తట్టుకోలేక చాలాసార్లు ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అతని భార్య జయమ్మ రక్షిస్తూ వచ్చారు. తాను చనిపోతేనే ఆమె ప్రశాంతంగా ఉంటుందని భావించి.., గురువారం రాత్రి పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించారు. గమనించిన భార్య మందు డబ్బా లాక్కున్నారు. దీంతో అర్ధరాత్రి సమయంలో నిద్రపోతున్న భార్య జయమ్మపై పెట్రోలును పోసి నిప్పంటించారు. వెంటనే తానూ పురుగుల మందు తాగి స్పృహ కోల్పోయారు. జయమ్మ కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు వచ్చి, భార్యాభర్తలిద్దరినీ ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున నాగభూషణం కన్నుమూశారు. తీవ్రగాయాలైన జయమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. వారి కుమారుడు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ వివరించారు. శవ పంచనామా అనంతరం నాగభూషణం మృతదేహాన్ని తిరుమలాయపాలెం గ్రామానికి తరలించారు.

## విజయవాడలో పోలీసులపైకి కాల్పుల యత్నం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీసులు కార్డన్‌సెర్చ్ చేస్తుండగా దుండగుడు పోలీసులపైకి కాల్పులకు యత్నించాడు. ఈ ఘటన విజయవాడ నగరంలో చోటుచేసుకుంది. బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో దుండగుడు.. పోలీసులు, ఈగల్ టీమ్ అధికారులపైకి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. అనంతరం పారిపోతున్న నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన మురళిగా గుర్తించారు. ట్రిగ్గర్ ప్రెస్ చేయకపోవడంతో బుల్లెట్ ఛాంబర్‌లోకి రాలేదని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా పోలీసులు, ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## లారీని ఢీకొన్న బస్సు.. ముగ్గురి దుర్మరణం



**మూసాపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లారీని ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. బస్సులో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి శివారులో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మూసాపేట ఎస్సై వేణు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపోనకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు శుక్రవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి 28 మందితో బయలుదేరింది. కొమిరెడ్డిపల్లి శివారులో అదుపుతప్పి.. డివైడర్ దాటి అవతలివైపు కొత్తకోట మండలం కనిమెట్ట నుంచి మహబూబ్‌నగర్ సిమెంట్ పైపుల లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. దీంతో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం వడ్డెవాటకు చెందిన లారీ డ్రైవరు రవికుమార్(35), కొత్తకోటకు చెందిన క్లీనర్ నాగన్న(38) క్యాబిన్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన బస్సు ప్రయాణికులను అంబులెన్సులో, మృతదేహాలను మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ పురుషోత్తం(58) చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. పలువురు క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. కొందరు ప్రథమ చికిత్స అనంతరం వెళ్లిపోయారు. ఘటనాస్థలాన్ని ఎస్పీ జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ పరిశీలించారు.

### లోకోపైలట్ హత్య కేసులో

## నిందితుడికి జీవితఖైదు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలో సంచలనం సృష్టించిన రైల్వే లోకోపైలట్ హత్య కేసు లో నిందితుడికి 7వ అదనపు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. కేసు వివరాల ప్రకారం.. విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన లోకోపైలట్ డి.ఎబినేజర్(52) 2024 అక్టోబరు 10న విధులకు హాజరు అవుతుండగా రైల్వేస్టేషన్ సమీపంలో బిహార్ రాష్ట్రానికి చెందిన దేవ్‌కుమార్ ఇనుప రాడ్డుతో దాడికి పాల్పడటంతో లోకోపైలట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నగరంలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. జీఆర్పీ సీఐ జేవీ రమణ నేతృత్వంలో నిందితుడిని అరెస్టు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో హత్య నేరానికి జీవితఖైదుతో పాటు రూ.20 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

## మట్టిలో మాలక్ష్ములు





**భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. అయితే, సాగుకి వెన్నెముకగా నిలుస్తున్న మహిళా రైతుల శ్రమను గుర్తించడంలో మాత్రం దశాబ్దాలుగా వెనకబడే ఉన్నాం. ఐక్యరాజ్యసమితి 2026ను 'అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం'గా ప్రకటించింది.**

**2026 అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం**

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. అయితే, సాగుకి వెన్నెముకగా నిలుస్తున్న మహిళా రైతుల శ్రమను గుర్తించడంలో మాత్రం దశాబ్దాలుగా వెనకబడే ఉన్నాం. ఐక్యరాజ్యసమితి 2026ను 'అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం'గా ప్రకటించింది. ఇది పొలంలో స్వేదం చిందిస్తున్న ప్రతి స్త్రీ మూర్తికి దక్కిన గౌరవం. మహిళా దినోత్సవం సందర్భంగా... సాగులో మార్పులు, సాంకేతికతతో మహిళలు సాధిస్తోన్న అద్భుతాల గురించి కచ్చితంగా చర్చించుకోవాల్సిందే... రైతు అనగానే పురుషుడి రూపమే గుర్తొస్తుంది. కానీ, క్షేత్రస్థాయిలో వాస్తవం వేరు. విత్తనం నాటడం నుంచి పంటను ఇంటికి చేర్చే వరకూ ప్రతి అడుగులోనూ మహిళల శ్రమ దాగి ఉంటుంది. భారతదేశంలో దాదాపు 80శాతం మంది గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలోనే పనిచేస్తున్నారని ఎన్నో నివేదికలూ చెబుతున్నాయి. ముఖ్యంగా మగవాళ్లు ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్తున్న తరుణంలో... గ్రామీణ భారతంలో వ్యవసాయ బాధ్యతను భుజానికెత్తుకుంటోంది ఆడవాళ్లే మరి.

**యాజమాన్య హక్కులతో...**

ఒకప్పుడు భర్తలకు చేదోడు వాదోడుగా, కూలీలుగా మాత్రమే ఎక్కువగా స్త్రీలు పొలాల్లో కనిపించేవారు. కానీ ఇప్పుడు ఆ దృశ్యం మారుతోంది. ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో భూమి హక్కులు ఆడవారి పేరు మీద మారుతున్నాయి. దీనివల్ల బ్యాంకు రుణాలు, సబ్సిడీలు నేరుగా వారికే అందుతున్నాయి. అంతేకాదు, నిర్ణయాధికారం... ఏ పంట వేయాలి? ఏ రకమైన ఎరువులు వాడాలి? ఎక్కడ విక్రయించాలి? అనే విషయాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే, ఇది సరిపోదు.

**ఆధునిక వ్యవసాయంలో...**

మహిళా రైతులు సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా ఆధునిక వ్యవసాయం దిశగానూ అడుగులు వేస్తున్నారు. రసాయనరహిత సాగులోనూ ఆడవాళ్లదే అగ్రస్థానం. వంటింటి చిట్కాలను పెరటి తోటలకు, అక్కడి నుంచి పొలాలకు విస్తరించి 'విషరహిత ఆహారాన్ని' పండిస్తున్నారు. డ్రోన్ల ద్వారా మందులు చల్లడం, స్మార్ట్ ఫోన్ల ద్వారా మార్కెట్ ధరలు తెలుసుకోవడం వంటివాటిని స్త్రీలు వేగంగా నేర్చుకుంటున్నారు. కేవలం పంటను అమ్మడమే కాకుండా, వాటిని పచ్చళ్లు, పొడులు, ప్యాకేజ్డ్ ఆహారంగా మార్చి అగ్రిప్రెన్యూర్స్‌గా ఎదుగుతున్నారు.

**స్వయం సహాయక సంఘాల విప్లవం...**

భారతదేశంలోని సహాయక సంఘాల వ్యవస్థ మహిళా రైతుల పాలిట వరంలా మారింది. చిన్న పొదుపుతో మొదలైన ఈ సంఘాలు నేడు... ట్రాక్టర్లను, వరికోత యంత్రాలు... వంటివి కొనుగోలు చేసి అద్దెకు ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్నాయి. ఒక పురుషుడు వ్యవసాయం చేస్తే అది ఆ కుటుంబానికే పరిమితం. కానీ ఒక మహిళ వ్యవసాయం చేస్తే అది మరెందరో స్త్రీలకు ప్రేరణ అవుతుంది.

**పంచుతూ... పెరుగుతూ...**

మహిళా రైతులలో కనిపించే గొప్ప గుణం సహకారం. ముఖ్యంగా గ్రామీణ మహిళలు తమ వద్ద ఉన్న దేశీ విత్తనాలను తోటివారికీ ఉచితంగా ఇస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నారు. ఒడిశాకు చెందిన 'సీడ్ మదర్' కమలా పూజారి... ఇందుకు గొప్ప ఉదాహరణ. అంతరించిపోతున్న దేశీ విత్తనాలను సంరక్షించి ఇతరులకు పంచుతూ జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నారీమె. ఇక, ప్రముఖ భారతీయ పర్యావరణ వేత్త వందనా శివ... నవధాన్య ఫౌండేషన్ ఏర్పాటుచేసి విత్తన సంరక్షణ, సేంద్రియ వ్యవసాయంతో పాటు మహిళా రైతుల హక్కులకోసం పోరాడుతున్నారు. అలానే తెలంగాణలో మహిళా రైతు సంఘాలతో పనిచేస్తున్న దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కూడా ఈ కోవకే చెందుతుంది. ఇందులోని సభ్యురాళ్లందరూ గివ్‌టు గెయిన్ సూత్రాన్ని ఆచరిస్తూ... చిరుధాన్యాల సాగు, సేంద్రియ వ్యవసాయం, విత్తన బ్యాంకుల ఏర్పాటు, సంఘం దుకాణం వంటి కార్యక్రమాలతో ఆర్థిక స్థిరత్వాన్నీ, సుస్థిరతనూ సాధించగలిగారు.

**సవాళ్లు ఇంకా ఉన్నాయి...**

సాగులో స్త్రీలు ఇన్ని విజయాలు సాధిస్తున్నప్పటికీ, పురుషులతో సమానంగా వేతనాలు అందకపోవడం, శారీరక శ్రమను తగ్గించే చిన్న తరహా యంత్రాలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఇంకా ఉన్నాయి. దీనికి తోడు ఇప్పటికీ భారతదేశంలో 13 శాతం ఆడవాళ్లకు మాత్రమే భూమిపై యాజమాన్య హక్కులు ఉన్నాయి. బ్యాంకుల నుంచి రుణాలు పొందడం వారికి ఇంకా కష్టతరంగానే ఉంది. అయితే, ప్రభుత్వం అందిస్తున్న 'మహిళా కిసాన్ సశక్తీకరణ్ పరియోజన' వంటి పథకాలు ఈ అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి. మరో పక్క మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో వ్యాపార ప్రయోజనాలను అందుకుంటూ ఆర్థికంగా ముందుకు వెళ్తున్నారు.

## 'ఆపరేషన్ వజ్ర ప్రహార్' జిల్లా పోలీసుల విస్తృత తనిఖీలు

**తెల్లవారుజాము నుంచి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న దాడులు - డ్రగ్స్ నివారణే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలో పోలీసుల సోదాలు**

**గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ - నాటు సారా విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ సబ్ డివిజన్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆద్వర్యములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని పోలీసు సబ్ డివిజన్‌లలో 07 మార్చి 2026 శనివారం రోజు మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ మెగా ఆపరేషన్‌ను సంబంధిత సబ్ డివిజన్‌లలో డిఎస్పీ / అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, నివాసాలు, లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 155 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.

**ఈ ఆపరేషన్‌లో భాగంగా:** మొత్తం 255 మంది వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది. సరైన పత్రాలు లేని 70 వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయడం జరిగింది. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను వారి ఇళ్ల వద్ద స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి అని, తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్
## కిషోర్ మక్వానాకు ఘన స్వాగతం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, కమిషన్ కార్యదర్శి గుడే శ్రీనివాస్ తదితరులకు తూర్పు గోదావరి జిల్లా పర్యటన సందర్భంగా శనివారం ఉదయం రాజమహేంద్రవరంలోని ఓఎన్‌జీసీ అతిథి గృహానికి చేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఉన్నారు. చైర్మన్ వెంట జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ హేమంత్ రామ్లు ముల్కా, జీజీఎం (ల్యాండ్మేనేజ్‌మెంట్ వర్క్స్) టి.వి. శేఖర్, హెడ్ హెచ్‌ఆర్ సీజీఎం ఆర్.ఎస్. రామారావు, ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కొమ్ము సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఓ ఎన్ జి సి అధికారులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు , స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**కిషోర్ మక్వానాకు స్వల్ప అస్వస్థత**

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాకు స్వల్ప అస్వస్థత కలగడంతో డెల్టా ఆసుపత్రిలో వైద్యుల ద్వారా చికిత్స అందించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అవసరమైన వైద్య సేవలు అందించిన అనంతరం ఆయనను డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారిక పర్యటనలో భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన వివిధ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, వాటి అమలుకు జిల్లా యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి గూడె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ పర్యటనలో భాగంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సహా ఇతర కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

## కోసూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామంలో కోసూరి త్రిమూర్తులు రాజు ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జిజియూ మైత్రిలో సందడి చేసిన సినీనటి మీనాక్షి చౌదరి



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న మైత్రి యువ జన ఉత్సవాల్లో మొదటి రోజైన శుక్రవారం రాత్రి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి సందడి చేశారు. విద్యార్థులతో కలసి డాన్స్ చేశారు. రాక్ బాండ్ వారితో కలిసి పాటలు పాడారు. తాను దంతవైద్యం చదివి యాక్టర్ ను అయ్యాను. మీ ఆనందం చూస్తుంటే నేను చదువుకున్న రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు. రాబోయే రోజుల్లో మీలోనే ఎందరో నటీనటులు దర్శక నిర్మాతలు కావచ్చు అన్నారు. సినీ నటి మీనాక్షి చౌదరి కి జ్ఞాపికను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మీ శశి వర్మ అందచేశారు. ఈ కార్యక్రమంలో జి జి యూ ఛాన్సలర్ కె వి వి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు), ప్రో ఛాన్సలర్ కె.శశి కిరణ్ వర్మ, వీసీ డాక్టర్ యు చంద్రశేఖర్ ,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్‌లో
## మహిళా దినోత్సవం వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 42వ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్లో మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. దీనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రోటరీ క్లబ్ చైర్మన్ మరియు ఆగ్రో ఫార్మ్ సీఈవో అక్కల వీర దీపిక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ అండ్ ఎంసీఏ అధ్యాపకుడు డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ ప్రిన్సిపల్ ఎం.చంద్రశేఖర్ విద్యార్థులకు సందేశాన్ని అందించారు. నేటి ప్రపంచంలో స్త్రీ పై జరుగుతున్న వేధింపులను కళ్ళకు కట్టినట్లుగా రూపనాటిక ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు ఎం.చంద్రశేఖర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

**అవసరార్థులను గుర్తించి గొడుగులు అందజేయడం అభినందనీయం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వీధి వ్యాపారులకు ఎండ నుండి రక్షణ కొరకు గొడుగులు అందించే సేవా కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని రాజమండ్రి మార్కెట్ కమిటీ చైర్మన్ మార్ని వాసు అన్నారు. లైన్స్ క్లబ్ గోదావరి ఆధ్వర్యంలో వ్యాపారులకు గొడుగులను బహుకరించారు. రాజమండ్రి మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం సీనియర్ నాయకులు మార్ని వాసు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా 10 మందికి గొడుగులను అందించారు. ఈ సందర్భంగా మార్ని వాసు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ గోదావరి స్వర్ణాంధ్ర సేవా సంస్థ సౌజన్యంతో అవసరార్థులను గుర్తించి గొడుగులు అందించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ తరఫున నగరంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబు సేవలను వాసు కొనియాడారు. సమాజానికి నిస్వార్థ సేవలు అందిస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబుకి అందరూ సహకరించాలని మార్ని వాసు సందర్భంగా కోరారు. తమ చిరు వ్యాపారం కోసం ఉచిత రీతిన గొడుగులు బహుక రించిన స్వర్ణాంధ్ర రాంబాబుకు వీధి వ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు. తొలుత మార్కెట్ కమిటీ చైర్మన్ మారని వాసుని దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సీనియర్ నాయకులు కొల్లూరు గోపాలకృష్ణ,ఇందు వరశ్యాం ,మణికొండ శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ నాగేంద్రబాబు నాయుడు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## 27శ్రీ రామ శోభాయాత్ర విజయవంతానికి కార్యశాల

**ఉగాదికి ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగిరేలా చూడాలి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీకి సంబంధించి కార్య శాల నిర్వహించారు. ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు, కార్యదర్శి యడ్లవలి అయ్యప్ప స్వామి, పిక్కి నాగేంద్ర, పుల్ల రాజశేఖర్, కురగంటి సతీష్, వనవాసి కళ్యాణ్ యోజన పద్మావతి, సోముజీ, కురగంటి సతీష్ జగదీష్ రాజ్ పురోహిత్, కర్రి శ్రీనివాస్, పి. గోపాల రెడ్డి, బొమ్ముల రవిచంద్ర, బెజ్జవరపు రవి, ప్రదీప్, లీలా శంకర్, బజరంగ్దళ్ ప్రదీప్ యాదవ్, జై కృష్ణ, గోరక్షణ సమితి దమ్ము మహేష్, సత్య, ఉమా శంకర్ తదితరులు తదితరులు హాజరయ్యారు. ఎవరెవరు ఏ ఏ పనులు పంచుకోవాలి, ఏవిధంగా చేయాలి, శోభాయాత్ర విజయవంతం కోసం ఇప్పటినుంచే ఎలాంటి ప్రచారం చేయాలి, క్రమశిక్షణతో ర్యాలీ సాగేందుకు ఏవిధంగా వ్యవహరించాలి వంటి అంశాలపై ఓలేటి, పతివాడ మార్గనిర్దేశనం చేసారు. గడిచిన కొన్నేళ్లుగా ప్రతియేటా నిర్వహించే శోభాయాత్రకు మంచిస్పందన వస్తోందని, ఈసారి మరిన్ని జాగ్రత్తలు తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. ర్యాలీ ప్రారంభించడానికి, వెళ్లడానికి మధ్యలో ఉండే వాహనాలు అడ్డుగా ఉండడం వలన చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని, అందుచేత తగిన మార్గం ఉండేలా ముందునుంచీ జాగ్రత్తలు తీసుకోవాలని, రూట్ మ్యాప్ కి అనుగుణంగా క్రమశిక్షణతో ర్యాలీ సాగేలా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ఉగాది పుష్కరించుకొని ప్రతి ఇంటి మీద కాషాయం జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాల కోసం రహదారుల అభివృద్ధి

**ఘాట్లకు రోడ్డు కనెక్టివిటీ, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన : కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు అనువుగా ఉండేలా రహదారులను అభివృద్ధి పరచాలని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. శుక్రవారం పుష్కరాల 2027 నేపథ్యంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్, రైల్వే స్టేషన్ల నుండి ఘాట్లకు రోడ్డు కనెక్టివిటీ, ట్రాఫిక్ మళ్లింపుపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కర్ ఘాట్, కోటిలింగాల ఘాట్ పరిసర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి రూట్లను పరిశీలించారు. గత పుష్కరాల సమయంలో ఏర్పడిన ఇబ్బందుల దృష్ట్యా ఈసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రధానంగా ఘాట్లకు రాజమండ్రి, గోదావరి రైల్వే స్టేషన్లను అనుసంధానించే రహదారులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తద్వారా భక్తులు అధికంగా ఉండే రోజులలో కూడా ట్రాఫిక్ రద్దీ లేకుండా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి ఎమర్జెన్సీ వాహనాలు సైతం సులభంగా ప్రయాణించేందుకు మార్గాలు సుగమం కావాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో ఆర్ అండ్ బి, మునిసిపల్, ట్రాఫిక్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. లేకపోతే అత్యవసర సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. కేవలం పుష్కరాల కోసం మాత్రమే కాకుండా నగర ప్రజలకు దీర్ఘకాలిక భద్రత, మెరుగైన రహదారులను అందించే దిశగా పనులు చేపట్టాలని ఎస్పీ డి నరసింహ కిషోర్ సూచించారు. అనంతరం గోదావరి రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎస్ఈ (ఇరిగేషన్) జి.శ్రీనివాస్ రావు, ఎస్ఈ (ఇంజనీరింగ్) రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, సీఐ (ట్రాఫిక్) నబీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

**వినతి పత్రం అందించిన నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసినటువంటి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్కానా (న్యూఢిల్లీ )ను శనివారం ఉదయం రాజమండ్రి ఓఎన్జిసి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఎంప్లాయిస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ తాళ్లూరి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా నేషనల్ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానా మాట్లాడుతూ వినతి పత్రంలోని అంశాలన్నిటినీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలు జరిగినట్టుగా తన వంతు కృషిని చేస్తానని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంఘాల చైర్మన్ కోరుకొండ చిరంజీవి, ఎస్సీ ఎస్టీ నాయకులు ఎలిపే శ్రీనివాస్, పులుదుండి ఆనందకుమార్, ఉసురుమర్తి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

ఆదివారం, 08 మార్చి 2026

www.viswamvoice.com






# కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

## పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా






**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలాపురంలోని ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు పోలీస్ శాఖ విధి నిర్వహణ, ఆయుధ సంపత్తి, భద్రతా వ్యవస్థపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ అంటే భయం కాదని, అది ప్రజలకు రక్షణ కవచమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. అమలాపురం ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలను ప్రదర్శించారు. వివిధ రకాల రైఫిల్స్, పిస్టల్స్, బాంబు డిస్పోజల్ పరికరాలు, కమ్యూనికేషన్ సాధనాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ప్రతి ఆయుధం పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు స్పందించే విధానం గురించి అధికారులు ప్రత్యక్షంగా వివరించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించింది.

జిల్లాలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన విద్యార్థులకు స్టేషన్ విధి నిర్వహణపై కూడా అవగాహన కల్పించారు. ఫిర్యాదు స్వీకరణ విధానం, ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, రిసెప్షన్ నుంచి లాకప్ వరకు ప్రతి విభాగం పనితీరును వారికి చూపించారు. అలాగే వైర్‌లెస్ సెట్లు (వీహెచ్ఎఫ్), నేర పరిశోధనలో ఉపయోగించే శాస్త్రీయ పరికరాలు, సైబర్ భద్రత వంటి అంశాలపై కూడా వివరించారు. మహిళల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ అత్యవసర పరిస్థితుల్లో 100, 112 నంబర్లకు కాల్ చేయడం ద్వారా సహాయం పొందే విధానం, అలాగే 'శక్తి' యాప్ వినియోగంపై బాలికలకు వివరించారు. దీనివల్ల విద్యార్థుల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరగడంతో పాటు భద్రతపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ రేపటి పౌరులైన విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై సరైన అవగాహన ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయపడాల్సిన అవసరం లేదని, అది బాధితులకు న్యాయం చేసే స్థలం అని చెప్పారు. ప్రజలకు స్నేహపూర్వక సేవలందించడం పోలీస్ శాఖ లక్ష్యమని, ముఖ్యంగా విద్యార్థుల్లో సేవాభావం, చట్టం పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, అమలాపురం పట్టణ సీఐ వీరబాబు, ఎస్‌బి సీఐ పుల్లారావు, ఏఆర్ఐ బ్రహ్మానందం, ఏఆర్ ఆర్ఎస్ఐ దిలీప్ కుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో

# రావులపాలెం సోమసుందర్ రెడ్డి నగర్‌లో పోలీసుల దౌర్జన్యం

**సామాన్యులపై జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకుని ప్రశ్నించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**

**డ్రగ్స్, దొంగ వాహనాలపై చర్యలు తీసుకోండి... వాటికి మేము వ్యతిరేకం అంతేకానీ అమాయకులను వేధించొద్దు**

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం సోమ సుందర్ రెడ్డి నగర్ లో ఒక సామాన్యుడి ఆవేదన నా బండికి పేపర్స్ లేవు ఒప్పుకుంటాను కానీ నేను బండి మీద బయటికి వెళ్లకుండా పోలీసులు నా ఇంటికి వచ్చి తలుపులు కొట్టి బండి తీసుకెళ్లి గ్రౌండ్లో పెట్టి ఇప్పుడు ఫైన్ కడితేనే ఇస్తాను అన్నారు. మా బాబుకి 4 రోజుల నుండి జ్వరం బాబుని హాస్పిటల్ కి తీసుకెళ్ళడానికి దాచుకున్న డబ్బులు అక్కడ ఫైన్ కట్టి బండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ రోజు వచ్చింది అని ఆవేదన చెందారు. అప్పుడు ఆ బాబుని హాస్పిటల్ కి తీసుకెళ్లి చూపించమని జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆర్థిక సాయం అందించారు.రావులపాలెం మండలం రావులపాలెం సోమసుందర్ రెడ్డి నగర్ ప్రాంతంలో ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో నిర్వహించిన తనిఖీల్లో సామాన్య ప్రజలపై



పోలీసులు దౌర్జన్యంగా ప్రవర్తించారని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో అమాయక ప్రజల ఇళ్లకు వెళ్లి తలుపులు బలంగా కొట్టి వాహనాలను బయటకు తీసుకురమ్మని ఒత్తిడి చేయడం, వెంటనే పత్రాలు చూపించలేకపోతే జరిమానాలు విధించడం వంటి చర్యలు పోలీసుల అధికారం దుర్వినియోగానికి నిదర్శనమని ఆయన అన్నారు. డ్రగ్స్ వ్యాపారం చేసే వారు లేదా దొంగ వాహనాలు ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో అమాయక ప్రజలను వేధించడం ఏమాత్రం సమంజసం కాదని చిర్ల జగ్గిరెడ్డి స్పష్టం చేశారు.ప్రజల ఇళ్లకు వెళ్లి తలుపులు కొట్టి వాహనాలను గ్రౌండ్‌లోకి తీసుకెళ్లి ఫైన్ కడితేనే ఇస్తామని అనడం భావ్యం కాదని, చట్టాన్ని అమలు చేసే పేరుతో సామాన్యులను భయపెట్టడం సరికాదని ఆయన అన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని సహించబోమని, ప్రజల తరఫున ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తామని చిర్ల జగ్గిరెడ్డి హెచ్చరించారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు

**కంఠంశెట్టి శ్రీనివాసరావు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కొత్తపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన కంఠంశెట్టి శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బండారు కంఠంశెట్టిని అభినందించి శాలువాతో సత్కరించారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

### మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు

# పూజల ద్వారా ఆదాయ వివరములు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం శనివారం శ్రీ స్వామి వారికి తైలాభిషేకములు మరియు ఇతర పూజల ద్వారా ఆదాయ వివరములు ముఖమండపం 11× 700/- =7700 /-, ఏకాదశ రుద్ర తైలాభిషేకం 177 ఐ 250/- =44,250/-, మహాన్యాస పూర్వక తైలాభిషేకం 209 × 175/- = 36,575/- తైలం సమర్పించి దర్శనం 156 ×80/- 12,480/-తిలదానం, 10 × 50/- =500 /- స్వయం హోమం1× 800/- = 800/- మొత్తం రూ .102,305 /-మరియు అన్నప్రసాదం విరాళాలు రూ. 18200 /-పరోక్ష పూజలు ద్వారా రూ. 99400/-మొత్తం రూ. 2,19,905 /- లు ఆదాయం వచ్చినది అని దారపురెడ్డి సురేష్ బాబుసహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

### శాశ్వత అన్నదాన భవనానికి

# రూ.1.20 కోట్లు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి ఆలయానికి పుష్కర నిధులు శాశ్వత అన్నదాన భవనానికి రూ.1.20 కోట్లు కొత్తపేట నియోజకవర్గం లోని ప్రసిద్ధి చెందిన మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి ఆలయ అభివృద్ధికి పుష్కర నిధుల నుంచి భారీ మొత్తంలో నిధులు మంజూరయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న నూతన శాశ్వత అన్నదాన భవనానికి సుమారు రూ.1 కోటి 20 లక్షలు పుష్కర నిధుల నుంచి మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే గతంలో కూడా మందేశ్వర స్వామి ఆలయానికి పుష్కర నిధుల నుంచి శాశ్వత తైలాభిషేక భవన నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని ఈ భవనానికి ఈనెల 10వ తేదీన శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు కేటాయించి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల బిజెపి అధ్యక్షులుగా కురస ఆంజనేయులు

**బిజెపి బలోపేతాన్ని కృషి చేస్తా**



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కురస ఆంజనేయులును అధ్యక్షులుగా, కార్యదర్శిగా అధికారపు దేవి సూర్య లక్ష్మి ఎన్నికయ్యారని కురస సుబ్బారావు తెలిపారు. శనివారం పుల్లేటూరు గ్రామంలో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీవేమా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ ఎన్నికల పరిశీలకులు చెరుకూరి గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి దంతులూరి రమా వర్మ, అయ్యగారు సుందరం, కముజు శ్రీనివాస్, కనకాల దొరబాబు, సాధన కేశవ, మంతా సంజీవ్, ఎర్రవాడ చిన్న, చిట్టిబాబు పాల్గొనడం జరిగింది. మండల అధ్యక్షులుగా ప్రధాన ప్రధాన కార్యదర్శిలను సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

### ఎమ్మెల్యే బండారును మర్యాదపూర్వంగా కలిసిన

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు దంపతులు




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి భీమరావు దంపతులు శనివారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, రావులపాలెం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ



**ఐ.పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఐ.పోలవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు అన్నారు. ఐ.పోలవరం మండలం శ్రీ వేగిరాజు నారాయణరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కేవైఎఫ్) కమిటీ సభ్యులు నంబూరి సీతారామరాజు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఎటువంటి ఒత్తిడికి లోని కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. సుమారు 80 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, క్యాంపస్ బాక్స్, పెన్నుల కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా కేవైఎఫ్ సేవలను పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కెవి రమణమూర్తి, ఉపాధ్యాయులు దంగుడు బియ్యం నారాయణరావు, కేవైఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోనలో టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ 2 వేంకటరమణ



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, కాట్రేనికోన మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పూర్తి ఏర్పాటు చేసినట్లు ఎమ్ ఈ ఓ -2 వెంకటరమణ తెలిపారు. ఈనెల 16వ తేది నుంచి ప్రారంభమయ్యే పరీక్షల కోసం చెయ్యేరు, కాట్రేనికోన, కందికుప్ప పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాల నుంచి 501, ప్రైవేట్ పాఠశాలల నుంచి 54,మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం 55 5మంది విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఆసుపత్రికి అవసరమైన ఫర్నీచర్ బహూకరణ

**మోసుగంటి ట్రస్ట్ సేవా కార్యక్రమం**



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

కొమరగిరిపట్నం గ్రామంలో ఉన్న ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రికి అవసరమైన ఆఫీస్ ఫర్నీచర్‌ను మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అందించి సేవాభావాన్ని చాటుకుంది. ఆసుపత్రి సిబ్బంది పనులు సులభంగా నిర్వహించేందుకు అవసరమైన టేబుల్, కుర్చీలను ట్రస్ట్ అధ్యక్షుడు మోసుగంటి వెంకటేశ్వరరావు ఆసుపత్రికి బహూకరించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ సహాయం అందించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడితే ప్రజలకు మరింత సౌకర్యంగా వైద్య సేవలు అందుతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ లూకె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలను కల్పించడం ఎంతో అభినందనీయమని చెప్పారు. మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ వడ్డి సుభాషిణి, ట్రస్ట్ కార్యదర్శి విజయకుమారి, రుద్రరాజు రమేష్ రాజు, వడ్డి ఎలీషారాజు, యలమంచలి రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో విద్య, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల ప్రశంసలు పొందుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన చోట సహాయం అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు దంపతులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి భీమరావు దంపతులు శనివారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం,ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, రావులపాలెం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# రాష్ట్రంలో బలంగా ఎదుగుతున్న పార్టీ జనసేన పార్టీ

## స్పీడ్ పెంచిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు - పార్టీకి కార్యకర్తలే దిక్సూచి : ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు గత సంవత్సరంతో పోలిస్తే మరింత ఎక్కువ సభ్యత్వ నమోదు చేయాలని అందుకు కార్యకర్తలు ఉద్యమించాలని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన ఉద్యమ ప్రోగ్రాంలో భాగంగా శనివారం కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం జనసేన గ్రామ గౌరవ అధ్యక్షులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సభ్యత్వ నమోదు లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పంతం నానాజీ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని గతంలో రూరల్ లో 25 వేల సభ్యత్వం నమోదు చేశామని దాన్ని మరింత రెట్టింపు చేయాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ రాష్ట్రంలో బలంగా ఉందని దాన్ని మరింత బలపరిచేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని అన్నారు. కష్టపడిన కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఎమ్మెల్యే పంతం నానాజీ నరసరావుపేట ఎంపీ సెగ్మెంట్లో ఇన్చార్జిగా పనిచేస్తూ సభ్యత్వ నమోదను ముందుకు తీసుకెళ్తున్నారని అలాగే రూరల్ లో కూడా ప్రతి ఒక్కరు త్వరితగతిన సభ్యత్వ నమోద పూర్తి చేయాలని అన్నారు. ముందుగా ఎంపీ కిసాన్లతో జ్ఞాపకాలు అందజేసి ఘనంగా



తాతాజీ సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కాకినాడ రూరల్ అధ్యక్షులు కరెడ్ల గోవిందు, దొరబాబు మాట్లాడారు. అనంతరం ఎంపీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తిమ్మాపురం గ్రామ నాయకులు, జన సైనికులు వీర మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందికి సామూహిక వైద్య పరీక్షలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేప డుతూ వస్తున్నారు. అందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు అందరికి శనివారం వైద్య పరీక్షలను చేయించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం, రౌతుల పూడి మండలాలకు సంబంధించిన శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో శంఖవరం మండలంలోని పెద



మల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని అంగన్వాడీ సిబ్బందికి ఆస్పత్రి వైద్యులు పాలసపల్లి సందీప్, ఏలూరి సౌమ్యశ్రీ వైద్య పరీక్షలను నిర్వహించారు. అలాగే శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని అంగన్వాడీ సిబ్బందికి ఆస్పత్రి వైద్యులు సాయి మోహన్ రెడ్డి, రవిశంకర్ వైద్య పరీక్షలను నిర్వహించారు. గుండె బలహీనత ఉన్న వారికి ఈసీజీ పరీక్షలను చేసారు. అవసరమైన వారికి వైద్యం చేసి మందులను పంపిణీ చేశారు. శారీరకంగా, మానసికంగా ఎలాంటి బలహీనత ఉన్నా సరే అశ్రద్ధ చేయకుండా వెంటనే ఏ సమయంలోనైనా సరే వైద్య పరీక్షలను చేయించు కోవాలని అంగన్వాడీ సిబ్బందికి వైద్యాధి కారులు సూచించారు.

# ఓర్పు, సహనం, ధైర్యానికి ప్రతిరూపాలే 'మహిళలు'

## రాయవరం మండలంలో ముందస్తుగా మహిళా దినోత్సవ కార్యక్రమాలు - అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు , మిడ్‌డే మీల్స్ సిబ్బందికి సన్మానం

### ఆడపిల్లే కదా అని నిర్లక్ష్యం చేయక అందరిని సమానంగా ప్రోత్సహించాలి






**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలంలోని పలు గ్రామాలలో గ్రామాలలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల సాధికారత, వారి గౌరవం, సమాన హక్కులపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.

**చెల్లూరులో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు**

మండలంలోని చెల్లూరు గ్రామంలో గల శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాల లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు జి.రాజలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ మండపేట ప్రాజెక్ట్ సీడీపీఓ యు.పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినిలకు పలు విషయాలను సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కాలు కదపాలని, వాటిని నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన "బాలివివాహ రహిత ఆంధ్రప్రదేశ్" కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సైకిల్ ర్యాలీ, మానవహారం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మిడ్‌డే మీల్స్ సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విష్ణుకుమారి, ఈశ్వరి, హెల్త్ సూపర్వైజర్ ఇమ్మానుయేల్, జీఎం ఎస్కే ప్రతినిధులు, చెల్లూరు హైస్కూల్ ఉపాధ్యాయులు ఎన్.రాఘవరాజు, పి.సునీత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాయవరంలో మహిళా దినోత్సవ వేడుకలు**

మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో శనివారం అనపర్తి కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాయవరం గ్రామ సర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ హాజరవగా సచివాలయ మహిళా పోలీస్ సురేఖ, రాయవరం మండలం ఎంఎస్పీ షేక్ సుభాని బేబీ, బిక్కవోలు ఎంఎస్పీ శ్రీనివాస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగాలని, ఆడవారు ఏ విషయంలోనూ తక్కువ కాదని పలు విషయాలను పేర్కొన్నారు. ఓర్పు, సహనం, ధైర్యానికి మహిళలు ప్రతిరూపమని, తల్లి, అత్త, కూతురు వంటి పాత్రల ద్వారా కుటుంబానికి ప్రేమ, అనురాగాలు పంచుతారని వివరిస్తూ కొనియాడారు. సమాజంలో మహిళలు కలెక్టర్, లాయర్, జడ్జి, పోలీస్, డాక్టర్, టీచర్ వంటి అనేక ప్రముఖ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని, ఆడపిల్లకు చదువు అవసరమా అనే ఆలోచనతో చదువు ఆపకుండా, ఆడ-మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ మంచి చదువులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు హాజరయ్యారు.

# గంజాయి రహిత సమాజం నిర్మాణానికి ఆపరేషన్ వజ్ర ప్రహార్

## టీడ్కోలో కార్టెన్ సెర్చ్ - సీఐ సురేష్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి గంజాయి రహిత నవ సమాజం నిర్మాణానికి ఆపరేషన్ వజ్ర పహార్ అని మండపేట పట్టణ సీఐ డి.సురేష్ అన్నారు. ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమంలో భాగంగా మండపేట టిడ్కో అపార్ట్మెంట్లు సముదాయం వద్ద శనివారం తెల్లవారుజామున కార్డాన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు తెల్లవారుఝామునే టిడ్కో వద్ద మోహరించి అపార్ట్మెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి నియంత్రణే ప్రధాన లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని 11 మోటార్ సైకిళ్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమానితుల నుండి వేలి ముద్రలు సేకరించారు. సీఐ సురేష్ స్థానిక ప్రజలతో గంజాయి కి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మకాలు సాగించినా, గంజాయి సేవించినా సంబంధిత వ్యక్తుల వివరాలు తనకు



9440796591 ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు. అక్కడి యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్. ఐ రాము, రూరల్ ఎస్. ఐ కిషోర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సౌకర్యార్థం ప్రత్యేక ఆధార్ క్యాంపులు

## కమిషనర్ టీవీ రంగారావు



**మండపేట మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆధార్‌లో మార్పులు చేర్పులు కోసం పట్టణంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 9 నుంచి 13 వరకూ మరలా 23 నుంచి 26 వరకూ ఈ క్యాంపులు కొనసాగుతాయన్నారు. 15-17 సంవత్సరముల మధ్య వయసు గల విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. 9 నుంచి 13 వరకూ హరిజనపేటలో ఉన్న శ్రీరామ హిందూ మున్సిపల్ స్కూల్ వద్ద క్యాంపులు నిర్వహిస్తామన్నారు. అలాగే మేథరపేట 10 వ స్వర్ణ వార్డు సచివాలయం వద్ద, 23 నుంచి 26 వరకూ సత్యశ్రీ రోడ్డులోని 14వ స్వర్ణ వార్డు సచివాలయం, శ్రీరామ హిందూ మున్సిపల్ స్కూల్, మేథరపేట 10 వ స్వర్ణ వార్డు సచివాలయాల వద్ద ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ శిబిరాలు పని చేస్తాయన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

### మహిళలు తమ హక్కులు, చట్టాలపై

# అవగాహన కలిగి ఉండాలి

## అనపర్తిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళల హక్కులు, భద్రతపై అవగాహన - పారిశుద్ధ్య కార్మికులకు ప్రోత్సాహం




**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ :** మహిళలు రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను తెలుసుకుని సమాజంలో సాధికారత, భద్రతను పొందే ప్రయత్నం చేయాలని ప్రముఖ న్యాయవాది విజయలక్ష్మి సూచించారు. తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి రజక కమ్యూనిటీ హాల్‌లో ఐటీసీ ఎంఎస్‌కే వాష్ ఇన్స్టిట్యూట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వాష్ ఇన్స్టిట్యూట్ సభ్యులు బాల శ్రీలక్ష్మి, రమ్యశ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది విజయలక్ష్మి హాజరై ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ వారికి పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తికి చెందిన జాబిలి, వర్షిని ల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐటీసీ ఫ్యాక్టరీ నుంచి ఆర్డీఎస్ ఇంచార్జ్ నాగదేవి, వెల్ఫేర్ ఆఫీసర్ సింధుజ, క్యూ సీ మేనేజర్ తనుజ, ప్రొడక్ట్ మేనేజర్ దత్తమ్మ , హెచ్‌ఆర్ ఆఫీసర్ సాయి ప్రసన్న లు ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళల భద్రత, అభివృద్ధి, స్ఫూర్తి, వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధి వంటి పలు విషయాలను చర్చించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళా పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా ప్రోత్సహించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఓటర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలక్ట్రోల్స్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శనివారం నిర్వహించారు. మండపేట లోని 91, 92 పోలింగ్ కేంద్రాలలో వైఎస్ఆర్సీపీ ఐటి వింగ్ అధ్యక్షులు యరమాటి వెంకన్నబాబు పరిశీలించారు బూత్ లెవెల్ అధికారులు రంకిరెడ్డి వరలక్ష్మి, బెల్లం అనంతలక్ష్మి లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంప్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటరు జాబితా ప్రకారం తనిఖీ చేసి ఓటర్లను గుర్తిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత జాబితాలో ఉన్న వారి బంధువులతో మ్యాపింగ్ చేస్తున్నట్లుగా తెలిపారు.

# ధన దుర్గమ్మ అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

## 500 కిలోల బియ్యం, 60 వేలు రూపాయలు విలువ చేసే కిరాణా సామాన్లు విరాళం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామంలోని వెలంపేటలో శ్రీ ధన దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు వట్టించి, ఆయన స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 500 కిలోల బియ్యం, 60 వేలు రూపాయలు విలువ చేసే కిరాణా సామాన్లు విరాళంగా అందజేశారు. అనంతరం మండలంలోని కూనవరం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పండితులు పూర్ణ కలశంతో, కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో, పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. యోగశాలలో నిర్వహిస్తున్న హోమాలను దర్శించుకున్నారు. పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించాలి : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కోటిలింగాల పేటలోని 10 ఎం ఎల్ డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టరైజేషన్ ప్లాంట్ల పని తీరు, నిర్వహణ విధానం, నీటి సేకరణ మరియు శుద్ధి చేయు విధానం, ల్యాబ్ నందు వాటర్ టతవిశ్వం వాయిస్ న్యూస్ :ˇ పరిమాణంలో కలుపుతున్నది..? అధికారులను అడిగి తెలుసుకొన్నారు. విద్యుత్ అంతరాయం సమయంలో నిరంతరాయంగా నీటి సరఫరా, శుద్ధి ప్రక్రియను కొనసాగించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన జనరేటర్ ను పరిశీలించారు. ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. అలాగే నగరంలో ఎక్కడా లీకేజీ సమస్యలు లేకుండా, నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా..? అని ఎమినిటీలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అలాగే కంబాల చెరువు మఠం వీధిలో నూతన పైపులైన్ల పనులకు సంబంధించిన అంచనాలను అందజేయవలసిందిగా సూచించారు. అనంతరం ప్లాంట్ వద్ద నూతనంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. ఆయన వెంట ఈఈ మాధవి, ఏఈ వెంకటేష్, ఇతర సిబ్బంది ఉన్నారు.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
ఆదివారం, 08 మార్చి 2026
www.viswamvoice.com





### ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వర్గాలలో

# విద్య, సంక్షేమ పథకాలు అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలి - అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై క్షేత్ర పరిశీలన చేపట్టాలి**

**- జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శనివారం ఉదయం స్థానిక ఓఎన్జీసీ గోదావరి భవన్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా ముఖ్య అతిథిగా హాజరై తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై వివరాలను సమర్పించారు. సమీక్షలో భాగంగా ఛైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్లు లేకుండా ఆయా వర్గాలకు చెందిన వారు చదువుకునే విధంగా అవగాహన, చైతన్య పరచడం ముఖ్యం అన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు వసతి గృహాల నిర్వహణలో నాణ్యతను పెంచాలని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులు మంజూరు కావడానికి కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఆమేరకు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై కూడా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని చైర్మన్ కిషోర్ మక్వానా సూచించారు. జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారు లను సూచించారు. రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలవు తున్నాయా అనే అంశంపై కూడా శాఖల వారీగా వివరాలు తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ఆయా వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కమిషన్ సూచనల మేరకు మరింత మెరుగైన కార్యాచరణతో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా విద్య వ్యాప్తి కోసం మెరుగైన చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వసతి గృహాలలో బాలుర కంటే బాలికలు నమోదు ఎక్కువగా ఉన్నారని తెలియచేశారు. ఓపెన్ కేటగిరీ లో విద్యను అభ్యసించే వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ తదితర వెనుక బడిన వర్గాల వారు కూడా విద్య ను అభ్యసించే క్రమంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తదితర జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్.డి. గయాజుద్దీన్, ఇంచార్జి ఆర్డీవోలు కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జేసత్యవతి, జిల్లా అధికారులు బి నగేష్, కె తిలక్ కుమార్, ఎమ్. నాగ మహేశ్వర రావు, కె వాసు దేవరావు, వి. శాంతామణి, ఏంవివి రమణ, కె లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**వ్యక్తి కాదు మహాశక్తి, అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని అనుసరించాలి - జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ధవళేశ్వరం లోని ఓఎన్జిసి ఎసెట్ వర్క్ షాప్ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఛైర్మన్ ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంద ర్భంలో ఛైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను రాజ్యాంగ నిర్మాతగానో, దళిత నాయకుడుగానో, ప్రపంచ నేతగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని, అటువంటి మహానేత విగ్రహాన్ని ఆవిష్కరిం చడం తనకు దొరికిన అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. మానవాళిలో అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అని, కుల మతాలకతీతంగా సమా జాన్ని స్థాపించినప్పుడే అభివృద్ధి సాధ్యపడతుందని తెలిపారు. దేశమే మొదటి ప్రాధాన్యత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. విద్య, ఉత్తమ వ్యక్తిత్వం, నిరంతర కృషి ద్వారా సమాజంలోని అసమా నతలను తొలగించవచ్చని, యువత కేవలం డిగ్రీల కోసం కాకుండా సామాజిక స్పృహతో విద్యను అభ్యసించాలనీ, దళిత యువత ఉద్యోగా లకే ఆధారపడకుండా తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను మెరుగుపరుచుకుని సంస్థలను స్థాపించి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సెక్రెటరీ గూడే శ్రీనివాస్ మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సమాజాభివృద్ధికి దోహదపడే అనేక విషయాలపై అపార అవగాహన ఉన్న మేధావి అని పేర్కొన్నారు. మహిళా హక్కులు, కార్మిక చట్టాలు వంటి అనేక అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన వివరించారు. సభానంతరం ఛైర్మన్ ఇతర సభ్యులతో కలిసి ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్, తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్‌తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాటన్ బ్యారేజ్ యొక్క వివరాలను జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఓఎన్జిసి ఎసెట్ మేనేజర్ హేమంత్ రాములు ముల్క, AISCSTEWA ఛైర్మన్ కొమ్ము సత్యనారాయణ, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్ కుమార్ బాబు, రాజకుమార్, ప్రశాంత్ కుమార్, తాళ్లూరి బాబు రాజేంద్ర, ప్రసాద్, కోరుకొండ చిరంజీవి తదితరులు, అసోసి యేషన్ నాయకులు, ఓఎన్జిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో విజయాలు సాధించాలి

**మహిళా లేకపోతే ఈ జగమే శూన్యం - రాజమహేంద్రి కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తుగా శనివారం ఉదయం గోకవరం బస్టాండ్ వద్ద గల రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల లో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ఈ సంవత్సరపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఇతివృత్తంగా ఇతరులకు జ్ఞానం పంచే కొలది మనకి జ్ఞానం పెరుగుతుందని దానిని తీసుకున్నారని చెబుతూ ఇప్పుడు మహిళలు ఎంతో అభివృద్ధి సాధిస్తున్నారని, అవని నుంచి అంతరిక్షం వరకు విజయాలు సాధిస్తున్నారని, ఉదాహరణగా మన మహిళా క్రికెట్ జట్టులు సాధించిన విజయాల దీనికి నిదర్శనమని అన్నారు. రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అంటే మార్చి నెల 8 వ తారీకు మాత్రమే కాదు ప్రతిరోజు మహిళా దినోత్సవమే అని చెబుతూ పుట్టిన దగ్గరనుంచి 15 సంవత్సరాలు వచ్చినంత వరకు అమ్మ తోడుగా ఉంటారని, 15 సంవత్సరాల నుండి పెళ్లి అయ్యేంతవరకు అక్క చెల్లెలు వెంట ఉంటారని, పెళ్లి అయిన తర్వాత భార్య చిరకాలం వెంట ఉంటారని మహిళలు ఉండబట్టే పురుషులు మనగలుగుతున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ లో బయోటెక్నాలజీ అధ్యాపకురాలు పి.సునీత ని శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి, పూలమాలతో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య లు సన్మానించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాగు సత్యనారాయణ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే ఈ జగమే శూన్యం అని స్త్రీ ఎదుగుదల అనేది హద్దులు మీరి ఉండకుండా సనాతన ధర్మాన్ని పాటిస్తూ స్త్రీల అభివృద్ధి కొనసాగాలని అన్నారు. ఇప్పుడు విద్యార్థులుగా ఉన్న మహిళలు బాగా చదువుకొని ఉన్నత స్థితిని పొంది ఉన్నత ఉద్యోగాలు సంపాదించినప్పుడే జీవితంలో నిలదొక్కగలరని అన్నారు. సన్మాన గ్రహీత బయోటెక్నాలజీ అధ్యాపకురాలు పి. సునీత గారు మాట్లాడుతూ రాజమహేంద్రి మహిళ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు నన్ను ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపి మహిళలు అందరూ అన్ని రంగాలలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళల గురించి పాడిన పాటలు సబికులను ఆకట్టుకున్నాయి. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలులో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### వివాహ మీడియాటర్‌పై

# దాడిని ఖండిస్తున్నాం

**- వారాహి బెస్ట్ మ్యారేజ్ బ్యూరో ఆఫీసు వద్ద ఉద్రిక్తత**

**- పోలీసు వారు నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజమండ్రి జాగృతి బ్లడ్ బ్యాంక్ సమీపంలో వారాహి బెస్ట్ మ్యారేజ్ బ్యూరో ఆఫీసు వద్ద ఉద్రిక్తత వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి 10 గంటలకు వారాహి మీడియేటర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుంకర అన్నపూర్ణ,ఆమె భర్త బి పల్లి విజయ్ ఆఫీసులో ఉన్నారు. ఇటీవల కాలంలో ఆఫీస్ పక్కన ఉన్న ఇతర వాటాల వారి వద్ద నుంచి ఇంటి అద్దెలు వసూలు చేయమని విజయ్ కు ఇంటి ఓనర్ తెలిపారు. శుక్రవారం రాత్రి సమయంలో వెనుక భాగంలో ఉన్న ఏడిద అప్పారావు అనే వ్యక్తిని పిలిచి అద్దె అడిగారు. కొత్తగా అద్దెకు వచ్చిన విజయ్ అద్దెకు అడగడాన్ని జీర్ణించుకోలేని అప్పారావు వాగ్వివాదానికి దిగాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ మొదలైంది. మద్యం మత్తులో ఉన్న అప్పారావు ఇంటి వద్దకు వెళ్లి చాకు తెచ్చుకుని అన్నపూర్ణ విజయలపై దుర్మార్గంగా దాడి చేశాడు. విజయ్ పొట్ట పైన మెడ మీద దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సమయంలో అదే కార్యాలయంలో ఉన్న సంతోషి, రాజేష్ లు దాడిని ఆపేందుకు ప్రయత్నించగా వారి పైన కూడా దుర్భాషలాడుతూ దాడి చేశాడు. దీంతో వారాహి కార్యాలయం అంతా రక్తంతో బీభత్సంగా మారింది. వెంటనే ప్రకాష్ నగర్ పోలీసు వారికి సమాచారం అందివ్వగా పోలీసు వారి సహకారంతో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అధిక రక్తస్రావం కారణంగా వెంటనే అక్కడి నుంచి ప్రకాష్ నగర్ సమీపంలో ఉన్న యూనివర్సల్ హాస్పటల్‌కు తరలించారు. పోలీసులు అప్పారావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శనివారం ఉదయం సమాచారం తెలుసుకున్న మీ డియేటర్స్ సంఘాలన్నీ కూడా యూనివర్సల్ హాస్పటల్ వద్దకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మ్యారేజ్ మీ డియేటర్స్ అందరూ కలిసి అన్నపూర్ణ విజయ్ దంపతులకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రౌడీ షీటర్ గా ఉన్నటువంటి అప్పారావు చిన్న కారణానికి ఎంత దారుణంగా దాడి చేయడం దారుణం అని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వారు నిందితుడి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మస్తు అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వాసు,గోల్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు సోమరాజు, విశ్వ కళ్యాణ వేదిక అధ్యక్షులు సలాది సూర్యచంద్రరావు, ది రాజమండ్రి మ్యారేజ్ అధ్యక్షులు రత్నం రాజు, తలంబ్రాలు అడ్జస్ట్రాలు సువర్ణ , న్యూ వివాహ ప్రపంచం వివి రావు , రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పెద్ద ఎత్తున వచ్చి వీరికి సంఘీభావం తెలిపారు.

# నామవరంలో ఘనంగా ఉమెన్స్ డే



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కమ్యూనిటీ పారామెడిక్స్&ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజానగరం మండలం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు అధ్యక్షతన శనివారం మండలంలోని నామవరం గ్రామం మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల నందు మహిళాఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులను గౌరవించుకోవడం మనందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ.దేవానందం, మండల కార్యదర్శి కాపా సత్యనారాయణ,కోశాధికారి ఏ.నాగేశ్వరరావు, దేశాల వీర్రాజు, గోపి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కావూరి వరలక్ష్మికి గృహలక్ష్మి స్వాభిమాన్ అభియాన్ అవార్డు అందజేత


**అఖిల్ భారతీయ తేరాపంత్ మహిళా మండల్ ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక నల్లమందు వీధిలో రాజమండ్రి అఖిల్ భారతీయ తేరాపంత్ కార్యాలయంలో మహిళా మండల్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంటున్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ సుమన్ దేవి బోత్రా ప్రసంగించారు. ఆ తదుపరి సంస్థ సెక్రటరీ ప్రియాంక సింఘి మహిళలను నుద్దేశించి ప్రసంగించారు.ఈ వేడుకలో గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కావూరి వరలక్ష్మి,పలువురు మహిళలు సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ తరఫున 56 మంది సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ లీగల్ అడ్వైజర్ కావూరి సురేష్ కుమార్ తదితరులు మహిళలను అభినందించారు.

# లింగ సమానత్వం ద్వారానే మహిళా సాధికారిత సాధ్యం

**- అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** లింగ సమానత్వం ద్వారానే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో మహిళా సాధికారత, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం, సమాజంలో మహిళలు పోషించే పాత్ర అత్యంత ముఖ్యమని, నేడు అన్ని రంగాల్లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. అయితే ఇంకా కొన్ని సందర్భాల్లో మహిళలపై వివక్ష కొనసాగుతోందని, ఆ వివక్షను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పురుషులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే స్త్రీ, పురుషులిద్దరూ సమానమే అన్న భావన పిల్లల్లో పెంపొందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కోర్టు ప్రాంగణంలో అందుబాటులో ఉందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నప్పటికీ కొన్ని చోట్ల మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఆడపిల్లలలో ధైర్యం నింపడంతో పాటు మగపిల్లలకు మహిళలను గౌరవించడం నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. డిబేట్ పోటీలో ఎం.పి.వి.ఎన్. సూర్య శ్రీ ప్రథమ బహుమతి, ఎం. తేజస్విని ద్వితీయ బహుమతి, కె. దీక్షిత తృతీయ బహుమతి సాధించారు. అలాగే ఎలోక్యూషన్ పోటీలో ఎం. తేజస్విని ప్రథమ బహుమతి, కె. దీక్షిత ద్వితీయ బహుమతి, ఎం.ఎన్.డి. భావాని తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆర్ఎమ్‌సిఎమ్ హెచ్‌వో వి.వినూత్న, న్యాయాధికారులు, న్యాయవాదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



షూటింగ్‌లో బికినీ వేసుకోమన్న దర్శకుడు..

# హీరోయిన్ చేసిన పనికి అంతా షాక్

సినిమాల్లో రొమాంటిక్ సీన్స్ చాలా కామన్. ఇప్పుడొస్తున్న సినిమాల్లో రొమాంటిక్ సీన్స్ ఎక్కువగానే కనిపిస్తున్నాయి. హీరోయిన్స్ కూడా రొమాంటిక్ సీన్స్ లోనూ నటించడానికి ఏ మాత్రం మొహమాటపడటం లేదు. ఇప్పుడొస్తున్న సినిమాల్లో కనీసం లిప్ లాక్స్ లేకుండా సినిమాలు రావడం లేదు. సినిమాల్లో హీరోయిన్స్ చాలా ముఖ్య పాత్ర పోస్తుంటారు. సినిమాలు హీరోయిన్స్ చాలా ముఖ్యం.. సినిమాలకు గ్లామర్ టచ్ హీరోయిన్సే.. ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తున్నారు ముద్దుగుమ్మలు. కాగా సినిమాల్లో హీరోయిన్స్ గ్లామర్ పాత్రలు చేయడానికి వెనకాడరు. రీసెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ చాలా కామన్ అయ్యాయి. కనీసం లిప్ లాక్ లేకుండా సినిమాలు ఉండటం లేదు. ఇప్పుడు బికినీ సీన్స్ కూడా చాలా కామన్ అయ్యాయి. కానీ ఒకానొక టైంలో బికినీ సీన్స్ అంటే అదొక పెద్ద విషయం.. సినిమాలో హీరోయిన్ బికినీలో కనిపించిందంటే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యేది. అయితే ఓ హీరోయిన్‌కు దర్శకుడు షూటింగ్‌లో బికినీ వేసుకోమని చెప్పాడట.. దాంతో ఆమె షాక్ అయ్యిందట. అయితే ఆమె బికినిలో కనిపించింది. అయితే బికినిలో కనిపించడానికి నిర్మాతల దగ్గర డబ్బులు డిమాండ్ చేసిందని వార్తలు వచ్చాయి. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరంటే.. ప్రముఖ నిర్మాత డి.ఎస్. రావు, ప్రస్తుతం నటుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన తన సినీ ప్రయాణం, తన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్ ప్రియమణి గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ద్రోణ సినిమాలో ప్రియమణి బికినీ సన్నివేశంపై వచ్చిన వివాదాలపై డి.ఎస్. రావు స్పందించారు. 2009లోనే ప్రియమణి బికినీ వేసుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చిందని పలువురు అడిగారని, అయితే వాస్తవానికి ఆ కథలో బికినీ సన్నివేశం లేదని తెలిపారు. కానీ దర్శకుడు కుమార్ వెళ్లి ఆ సన్నివేశం గురించి అడగ్గా, ప్రియమణి ఐదు నిమిషాల్లోనే క్యారవాన్‌కు వెళ్లి, తన తల్లికి తెలియజేసి వెంటనే సిద్ధమైందని వివరించారు. ప్రియమణి ఈ సన్నివేశం కోసం ఎటువంటి అదనపు డబ్బులు అడగలేదని, తాను కూడా ప్రెస్ మీటింగ్ పెట్టి స్పష్టం చేశానని డి.ఎస్. రావు పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రియమణి మార్కెట్‌లో మంచి స్థాయిలో ఉందని, ఆ బికినీ సన్నివేశం ద్రోణ సినిమాకి, హీరో నితిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్ అయిందని, సినిమా 27 కేంద్రాలలో 50 రోజులు ఆడిందని ఆయన వెల్లడించారు. గోకర్ణలోని ఒక ఐలాండ్‌లో సముద్రం మధ్య సెట్ వేసి, ఆ పాటను చిత్రీకరించినట్లు, దానికి చాలా కష్టపడినట్లు తెలిపారు నిర్మాత.

సినీ వాయిస్ CINEMA

# సినిమాలు మానేసి వ్యవసాయం చేసుకుంటా..

## స్టార్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



సినిమాల్లో రాణించడం అంత ఈజీ కాదు.. సక్సెస్ కోసం ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఏళ్ల తరబడి ప్రయత్నిస్తున్నారు. కొంతమంది రాణిస్తుంటే మరికొంతమంది మాత్రం హిట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమంది అవకాశాలు తగ్గితే ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతుంటారు. కొంతమంది పెళ్లి చేసుకొని సెటిల్ అవుతుంటారు. సినిమా ఇండస్ట్రీ అనేది ఓ రంగుల ప్రపంచం. ఈ ప్రపంచంలో రాణించాలని ఎంతో మంది ఎంట్రీ ఇస్తుంటారు. అయితే అందరూ సక్సెస్ అవ్వలేరు. కొందరు సక్సెస్ అయినప్పటికీ దాన్ని కంటిన్యూ చేయలేరు. కొన్ని సినిమాలకే పరిమితం అవుతుంటారు. మరికొంతమంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారి సినిమాలు చేస్తుంటారు. ఏళ్ల తరబడి ఇండస్ట్రీలో రాణిస్తున్న హీరోలు చాలా తక్కువ మందే ఉన్నారు. ఇక సినిమా అవకాశాలు తగ్గితే కొంతమంది హీరోయిన్స్ పెళ్లి చేసుకొని సెటిల్ అవుతారు. మరికొంతమంది బిజినెస్ లల్లోకి ఎంట్రీ ఇస్తుంటారు. అయితే ఓ హీరోయిన్ సినిమాల్లో క్రేజ్ వచ్చింది కాబట్టే కంటిన్యూ చేస్తున్నా లేదంటే వెళ్లి వ్యవసాయం చేసుకునే దాన్ని అని చెప్పి షాక్ ఇచ్చింది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? బాలీవుడ్‌లో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో వారిలో యామీ గౌతమ్ ఒకరు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోన్న యామీ గౌతమ్ తెలుగులోనూ చాలా సినిమాలు చేసింది. నువ్విలా, కొరియర్ బాయ్ కల్యాణ్, గౌరవం, యుద్ధం సినిమాల్లో కథానాయికగా చేసింది. అయితే 2015లో రిలీజైన కొరియర్ బాయ్ కల్యాణ్ తర్వాత కేవలం బాలీవుడ్ కే పరిమితమైందీ అందాల తార. దర్శకుడు ఆదిత్య ధర్ ను పెళ్లి చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆదిత్య ధర్ ఇటీవల దురంధర్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో యామీ గౌతమ్ షాకింగ్ కామెంట్స్ చేసింది. తనకు అవార్డులు , సక్సెస్‌లకంటే ప్రేక్షకుల ప్రేమే ముఖ్యం అని తెలిపింది. అలాగే కొన్ని సినిమాలు తన స్థాయిని పెంచాయని అందుకే సినిమాల్లో కంటిన్యూ అవుతున్నా అని తెలిపింది.. ఒకానొక సమయంలో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో హిమాలయాలకు వెళ్లి వ్యవసాయం చేసుకుందాం అనుకున్నా అని చెప్పుకొచ్చింది. అయితే బాలా సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో వరుసగా అవకాశాలు వచ్చినట్లు ఆమె తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.



# మహిళా క్రికెట్ చరిత్ర తిరగరాసిన సదర్లాండ్..

## భారత బౌలర్లను చెడుగుడు ఆడుకున్న ఆసీస్ వీరనారి

ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ భారత్‌తో జరుగుతున్న టెస్టులో సెంచరీ బాది, వరుసగా 3 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. హిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. ఒకవైపు భారత్ వేదికగా పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ ఫీవర్ ఊపేస్తుంటే.. మరోవైపు ఆస్ట్రేలియా గడ్డపై మహిళల క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు నమోదైంది. భారత్, ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ చరిత్ర సృష్టించింది. పర్త్ వేదికగా జరుగుతున్న ఈ పోరులో సదర్లాండ్ తన బ్యాటుతో టీమిండియా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి, మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతమైన సెంచరీ (129 పరుగులు) సాధించింది. విశేషం ఏంటంటే.. మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు సృష్టించింది. 2024లో సౌతాఫ్రికాపై డబుల్ సెంచరీ (210), 2025లో ఇంగ్లండ్‌పై 163 పరుగులు చేసిన సదర్లాండ్, ఇప్పుడు భారత్‌పై సెంచరీతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కేవలం 7 టెస్టుల కెరీర్‌లోనే 4 సెంచరీలు బాదిన ఆమె, మహిళా క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్ మాజీ క్రీడాకారిణి జానెట్ బ్రిట్టన్ (5 సెంచరీలు) మాత్రమే ఆమె కంటే ముందున్నారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియాను ఆస్ట్రేలియా బౌలర్లు మొదటి రోజే వణికించారు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 198 పరుగులకే కుప్పకూలింది. బౌలింగ్‌లోనూ మెరిసిన సదర్లాండ్ 4 వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఒక దశలో 58 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో సదర్లాండ్, ఎల్లీస్ పెర్రీ (76) తో కలిసి 128 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ఆదుకుంది. ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్‌లో 323 పరుగులు చేసి, ఏకంగా 125 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. భారత్ తరఫున టెస్ట్ అరంగేట్రం చేసిన ఫాస్ట్ బౌలర్ సయాలీ సత్ఘరే ఆకట్టుకుంది. పట్టుదలగా బౌలింగ్ చేసిన ఆమె 4 వికెట్లు తీసి ఆసీస్ స్కోరును కట్టడి చేసే ప్రయత్నం చేసింది. అయితే సదర్లాండ్ ధాటికి భారత బౌలర్లు పైచేయి సాధించలేకపోయారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా మ్యాచ్‌పై పట్టు సాధించగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో ఏ మేరకు రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వరల్డ్ కప్ ఫైనల్ ముందు మహిళా జట్టుకు ఈ టెస్టు మ్యాచ్ గెలవడం అత్యంత కీలకంగా మారింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




# కప్పు కోసం భారతీయుల గుండెలు పగిలినా పర్వాలేదు..



## టీమిండియాకు శాంట్నర్ వార్నింగ్

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌కు ముందు న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారతీయుల గుండెలు పగిలినా సరే కప్పు గెలుస్తామని కమిన్స్ తరహాలో హెచ్చరించాడు. మార్చి 8, ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా భారత్–న్యూజిలాండ్ మధ్య జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ పోరుకు ముందు వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానులకు 2023 వన్డే వరల్డ్ కప్ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి. ట్రోఫీని గెలిచే క్రమంలో ఒక బిలియన్ భారతీయుల మనసులను ముక్కలు చేసేందుకు కూడా తాను వెనుకాడనని శాంట్నర్ బాహాటంగానే ప్రకటించాడు.

**ప్యాట్ కమిన్స్‌ను గుర్తుచేస్తున్న శాంట్నర్**

2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. "లక్షకు పైగా ఉన్న స్టేడియం జనాలను మౌనంగా ఉంచడమే నా లక్ష్యం" అన్నాడు. చెప్పినట్టే కమిన్స్ ఆ రోజు భారత్ ను ఓడించి కప్పు ఎగరేసుకుపోయాడు. ఇప్పుడు శాంట్నర్ కూడా అదే బాటలో నడుస్తున్నాడు. "మేము ట్రోఫీ గెలవడానికి ఇక్కడ ఉన్నాం. ఆ క్రమంలో కొన్ని కోట్లాది మంది భారతీయుల హృదయాలు ముక్కలైనా నాకు పర్వాలేదు" అని శాంట్నర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కుండబద్దలు కొట్టాడు.

**పిచ్ ఫోటో వైరల్.. 2023 సీన్ రిపీట్ అవుతుందా?**

శాంట్నర్ కేవలం మాటలకే పరిమితం కాలేదు. ప్రాక్టీస్ సెషన్ సమయంలో అతను తన మొబైల్ ఫోన్‌తో స్టేడియంలోని పిచ్‌ను ఫోటో తీసుకుంటున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సరిగ్గా 2023 ఫైనల్‌కు ముందు ప్యాట్ కమిన్స్ కూడా ఇలాగే పిచ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఫోటో తీసుకున్నాడు. ఈ సారూప్యతను చూసి భారత అభిమానులు టెన్షన్ పడుతున్నారు. ఈసారి అహ్మదాబాద్‌లో రెడ్ సాయిల్(ఎర్ర మట్టి), బ్లాక్ సాయిల్ (నల్ల మట్టి) కలిపిన మిశ్రమ పిచ్‌ను వాడుతున్నట్లు సమాచారం. ఇది బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని శాంట్నర్ అంచనా వేస్తున్నాడు.

**అండర్ డాగ్స్‌గా కివీస్.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్**

న్యూజిలాండ్ జట్టు ఈ టోర్నీలో చాలా నిలకడగా రాణిస్తోంది. సెమీఫైనల్లో పటిష్టమైన సౌతాఫ్రికాను చిత్తు చేసి ఫైనల్‌కు చేరింది. "మేము ఫేవరెట్స్ కాకపోవచ్చు, కానీ మా పని మేము సరిగ్గా చేస్తే కప్పు మాదే" అని శాంట్నర్ ధీమా వ్యక్తం చేశాడు. మరోవైపు, సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. సొంత గడ్డపై కప్పు కొట్టి చరిత్ర తిరగరాయాలని సూర్య సేన పట్టుదలగా ఉంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com